ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 20, జూలై 2023

# కిషన్ రెడ్డి వస్తానంటే నేనే తీసుకెళ్లి చూపిస్తా: తలసాని



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 20:** బీజేపీ నేతలు చేపట్టిన చలో బాటసింగారం కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వద్ద బీజేపీ నేతలను అడ్డుకున్న పోలీసులు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సహా పలువురు నేతలను నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. కాగా, ఈ విషయంపై రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల విషయంపై బీజేపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వస్తానంటే తానే స్వయంగా తీసుకెళ్లి డబుల్ బెడ్రూం ఇళ్లను చూపిస్తానని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణంలో కేంద్రం వాటా తక్కువేనని మంత్రి తలసాని స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం రూ. 8.65 లక్షలు వెచ్చించి డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మిస్తుంటే కేంద్రం కేవలం రూ. 1.50 లక్షలు మాత్రమే ఇస్తోందని చెప్పారు. దీనికి సంబంధించిన రూ. 600 కోట్లు ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇవ్వనేలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీరు ఇలా ఉంటే ఇక్కడ బీజేపీ నేతలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని తలసాని మండిపడ్డారు.




పిల్లలు స్కూల్‌కు వెళ్లిన తర్వాత సెలవు ప్రకటిస్తారా.. ధన్యవాదాలు అంటూ సెటైర్లు

2



మణిపూర్ ఘటనపై కేటీఆర్ ఫైర్..

మరీ ఇంత అనాగరికమా? అంటూ ట్వీట్

2



లోక్‌సభలో సోనియా వద్దకు మోదీ.. ఆరోగ్యంపై ప్రధాని మోదీ ఆరా

2





గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద బీజేపీ నేతలను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీజేపీ సీనియర్ నేత రఘురాంరెడ్డికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

# అంబర్‌పేట బీఆర్ఎస్‌లోకి భారీగా బీజెపి నేతల జాయినింగ్స్

### రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 20:** అంబర్ పేట నియోజకవర్గం లో పలు పార్టీల నుంచి కీలక నేతల చేరికలు భారీగా కొనసాగుతున్నాయి . తాజాగా ఇయ్యాల గురువారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బాగ్ అంబర్ పేట డివిజన్ విజ్ఞాన్ పురి కాలనీకి చెందిన సీనియర్ నేత, బీజేపీ కిసాన్ మోర్చా నగర కార్యదర్శి బి. రఘురాంరెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, కాచిగూడ కు చెందిన ఎం.లక్ష్మణ్ గౌడ్ తో పాటు అంబర్ పేట డివిజన్ కు చెందిన సీనియర్ బీజేపీ నేత బ్రహ్మచారి తదితరులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.. వీరిని అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. ఓ వైపు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరోవైపు అంబర్ పేట నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ముఖ్యంగా బీజేపీ నేతలతో పాటు ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ లో పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. అప్పటి పాలకుల నిర్లక్ష్యం వల్ల గత 15 ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గం కేవలం దాదాపు నాలుగున్నర ఏండ్ల వ్యవధిలో అన్ని రంగాల్లో అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల లబ్ధిదారులకు అందజేయడంతో పాటు ఆసత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకునేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పార్టీలో కష్టపడే ప్రతి నాయకుడికి తగిన ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే కాలేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పులిజాల గెల్వయ్య, లవంగు ఆంజనేయులుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# మైనారిటీలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్!

### రూ.లక్ష సాయం అందజేస్తామన్న హరీశ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 20:** తెలంగాణలోని మైనార్టీలకు మంత్రి హరీశ్‌రావు శుభవార్త చెప్పారు. రాష్ట్రం లోని పేద మైనార్టీలకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందజేస్తుందని ప్రకటించారు. బ్యాంకులతో సంబంధం లేకుండానే ఈ ఆర్థిక సాయం చేస్తామని ఆయన వెల్లడించారు. పలు మైనార్టీ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమితులైన వారిని మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ సన్మానించారు.ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. మైనార్టీలకు ఆర్థిక సాయంపై ఇప్పటికే సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మైనార్టీలకు సాయం అందించే కార్యక్రమంపై రెండు, మూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని వెల్లడించారు. "మైనార్టీలను సీఎం కేసీఆర్ ఎంతో గౌరవిస్తారు. రెండు పర్యాయాలు మహమూద్ అలీని మంత్రిగా చేశారు. హిందూవులకు కల్యాణలక్ష్మి అమలు చేసినట్లు.. మైనార్టీల కోసం షాదీ ముబారక్ అమలు చేస్తున్నారు" అని వివరించారు.

# యుద్ధం మొదలైంది...

### ఆట వాళ్లే మొదలు పెట్టారు: కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 20:** డబుల్ బెడ్రూం ఇళ్ల గురించి తెలుసుకోవడానికి వెళ్తే కేంద్రమంత్రి అని కూడా చూడకుండా తన పట్ల



దౌర్జన్యంగా వ్యవహరించారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్రమంత్రిగా తనకు అక్కడకు వెళ్లే హక్కు లేదా? అని ప్రశ్నించారు. ఒక నేరస్థుడితో, ఉగ్రవాదితో ఎలా వ్యవహరిస్తారో ఇవాళ తనతో పోలీసులు అలా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రగతి భవన్లో కూర్చొని ప్రశ్నించే గొంతులను అణచి వేస్తారా? అని నిలదీశారు. బీజేపీ నేతలను అరెస్ట్ చేసినంత మాత్రాన ప్రజల ఆవేదన, ఆక్రోశం తగ్గవన్నారు.

ఆయన ఇయ్యాల మీడియాతో మాట్లాడుతూ... తాము ఉద్యమం చేయలేదనీ, ధర్నా చేయలేదనీ.. డబుల్ బెడ్రూం ఇళ్లు చూసేందుకు వెళ్తే అడ్డుకోవడం ఏమిటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ ఆలోచనలతో వ్యవహరిస్తోందన్నారు. విమానాశ్రయం నుండి తనను నేరస్థుడిలా వెంబడించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన పట్ల మానవత్వం లేకుండా వ్యవహరించారన్నారు. తాము ఏమైనా మత ప్రార్థనలు జరిగే ప్రాంతాలకు వెళ్తున్నామా? అని ప్రశ్నించారు. ప్రజల బాధలు చూసేందుకు వెళ్తే అరెస్ట్ చేయడమేమిటన్నారు. ప్రజల కోసం కల్వకుంట్ల కుటుంబం, బీఆర్ఎస్‌తో యుద్ధానికి సిద్ధమన్నారు. తమ రాజకీయ జీవితమే పోరాటాలతో ప్రారంభమైందన్నారు. కేసీఆర్ కు దమ్ముంటే 50 లక్షల ఇళ్లు నిర్మించాలని, కేంద్రం నుండి వచ్చే వాటాను తాము తీసుకు వస్తామన్నారు.



కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని సన్మానిస్తున్న ఏడెల్లి అజయ్ కుమార్ తదితరులు

## స్వదేశానికి చేరుకున్న కిషన్ రెడ్డికి వెల్కమ్ చెప్పిన బీజేపీ నేతలు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 20:** యూఎస్, యూకే దేశాల పర్యటించి తిరిగి అంబర్ పేటకు చేరుకున్నకేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కి బీజేపీ నాయకులు వెల్కమ్ చెప్పి సన్మానించారు.

కిషన్ రెడ్డిని సన్మానించిన వారిలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజెపి అధికార ప్రతినిధి & బిజెపి వెంగళరావు నగర్ డివిజన్ ఇంచార్జ్ ఏడెల్లి అజయ్ కుమార్, ఏడెల్లి భాస్కర్, ఏడెల్లి బాలు, వంగూరి సుధాకర్, మస్కా మహేష్ కుమార్, ఏడెల్లి బాలాజీ, బి.సాయి చరణ్, జె.అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఛలో బాటసింగారం.. బీజేపీ కార్పొరేటర్ హౌజ్ అరెస్ట్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 20:** బాగ్ అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మవెంకట్ రెడ్డి, బీజేపీ నేత వెంకట్ రెడ్డితో పాటు



పలువురు బీజేపీ నేతలను అంబర్‌పేట పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. హదరాబాద్ శివారు బాటసింగారంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు వెళ్తామని నేతలు ప్రకటించారు. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలను హౌస్ అరెస్టులు చేశారు.



అంబర్ పేటలో చెరువును మారిన రోడ్డు



ప్రేమ్ నగర్‌లో వరద పరిస్థితిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

# 'మబ్బే మసకేసింది'..

## అంబర్‌పేటలో వాన రాత్రి, పగలు నో బ్రేక్...

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 20:** అంబర్ పేటను వరుణుడు వీడనంటున్నాడు. గ్యాప్ లేకుండా కుమ్మేస్తున్నాడు. రాత్రి, పగలు నో బ్రేక్.. నిరంతర వాన ధాటి..ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్‌లు.. వరద ప్రవాహాలు..రోడ్లన్నీ జలమయం..ఎటు చూసినా వాన..వాన..వాన.. పనులకు వెళ్లేవాళ్లు పడుతున్న యాతన అంతా ఇంతా కాదు..ఆఫీసు టైమింగ్స్‌లో అయితే రోడ్లన్నీ వెహికల్స్‌తో నిండిపోయాయి.... నింగి నుంచి ఆగని వాన..నేలపై కదలని వాహనాలు..మధ్యలో తడుస్తుస్తూ గంటల తరబడి రోడ్లపై తడిసి ముద్దయ్యారు.. మూడు రోజుల నుంచి ముసురు పట్టిన వాన అంబర్ పేట నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రభావం చూపుతోంది.. కాగా జీహెచ్ఎంసీ ప్రజలను అప్రమత్తం చేసింది. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల్లో డీఆర్ఎఫ్ టీమ్ లను అందుబాటులో ఉంచే ఏర్పాటు చేస్తున్నారు.

ఇదిలా ఉంటే హైదరాబాద్ వ్యాప్తంగా రేపు (శుక్రవారం) కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రెడ్ అలర్ట్‌ను జారీ చేసింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద, పురాతన భవనాల కింద ఉండొద్దని అధికారులు సూచించారు.

కాగా.. అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ డివిజన్ లోని పలు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రేమ్ నగర్, పటేల్ నగర్ లో వరద ప్రభావన్ని పరిశీలించారు. సజావుగా వరద నీరు వెళ్లేందుకు ఆయన చర్యలు చేపట్టారు. కార్పొరేటర్ వెంట బీఆర్ఎస్ నాయకులు పడకంటి బ్రహ్మచారి, డివిజన్ మాజీ అధ్యక్షులు మల్లేశ్ యాదవ్, మహేష్ ముదిరాజ్, సంతోష్ చారి తదితరులు ఉన్నారు. పాల్గొన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:**

**- కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్**

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోల్నాక డివిజన్ లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోకల్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ కోరారు. శిథిలా వ్యవస్థకు చేరిన ఇండ్ల నుంచి సరక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఆమె సూచించారు. అవసరమైతే తప్ప బయటకు రావాలని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరింది.



గోల్నాకలో మాట్లాడుతున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

## అంబర్‌పేటలో వివాహిత మిస్సింగ్...

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 20:** ఓ వివాహిత మహిళ మిస్సింగ్ అయ్యింది. ఈ ఘటన అంబర్ పేట పీఎస్ పరిధిలో జరిగింది. ఇన్ స్పెక్టర్ డి.అశోక్ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. జైస్వాల్ గార్డెన్ కు చెందిన వై .రామకృష్ణ భార్య ప్రియాంక (28) వీరికి 2019లో వివాహం అయ్యింది.. కాగా ప్రియాంక నిన్న 19 బుధవారం ఉదయం 10 గంటల టైంలో పనిమీద బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి ఇప్పటి తిరిగి రాలేదు. తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేదు. కాగా.. యశ్వంత్ అనే వ్యక్తితో వెళ్లి పోయి ఉండవచ్చని భర్త రామకృష్ణ అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మిస్సైన వై.ప్రియాంక




**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 20:**

తెలంగాణ గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఇయ్యాల రజిని సాయి చంద్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్

### తగ్గేదేలా.. నాలుగో కక్ష్యలోకి

# విజయవంతంగా చంద్రయాన్ 3



**ఇయ్యాల్టి న్యూస్, శ్రీహరి కోట, జూలై 20:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చంద్రయాన్-3 అంతరిక్ష నౌక ఫోర్త్ ఆర్బిట్ రైజింగ్ మ్యానోవర్ (భూమి-బౌండ్ అపోజీ ఫైరింగ్) విజయవంతంగా నిర్వహించింది. దీంతో చంద్రయాన్ 3 సక్సెస్ ఫుల్ గా నాలుగో కక్ష్యలోకి చేరింది. ముందు చెప్పినట్టుగానే ఈ రోజు మధ్యాహ్నం మరోమారు శాస్త్రవేత్తలు దాని కక్ష్యను పెంచారు. అలా దాని ఎత్తును పెంచుకుంటూ చంద్రుడు కక్ష్యలోకి తీసుకువెళ్లి.. ఆగస్టు 23న చంద్రుడిపై ల్యాండ్ చేయనున్నారు. తదుపరి ఫైరింగ్ ను జూలై 25న మధ్యాహ్నం 2 నుంచి 3గంటల మధ్య నిర్వహించబడుతుందని ఇస్రో ఈ సందర్భంగా ట్వీట్ చేసింది. జూలై 14 న, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌వీఎమ్ 3-ఎమ్ 4 రాకెట్‌లో చంద్రయాన్-3ని విజయవంతంగా ప్రయోగించింది. మధ్యాహ్నం 2.35 గంటలకు లిఫ్ట్-ఆఫ్ అయిన 17 నిమిషాల తర్వాత, ఉపగ్రహాన్ని ఖచ్చితంగా ఉద్దేశించిన కక్ష్యలోకి చొప్పించారు.


### చాందీ అంతిమయాత్రకు పోటెత్తిన జనం...

# మిస్ యూ తాత అంటూ ప్లకార్డులు

**ఇయ్యాల్టి న్యూస్, కేరళ, జూలై 20:** కేరళ మాజీ ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ అంతిమయాత్రకు భారీగా జనం తరలివచ్చారు. కొల్లాం నుంచి కొట్టాయం వరకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.. తమ ప్రియతమ నేతకు నివాళు లర్పించారు. ఊమెన్ చాందీ పార్థివదేహాన్ని చూసేందుకు రోడ్డు ఇరువైపులా ప్రజలు బారులు తీరారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఊమెన్? చాందీ అంతిమయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. 'చాందీ చనిపోలేదు.. అతను మనలో జీవించి ఉన్నారు', 'ఆయన లాంటి మరొక నాయకుడు ఇంకొక లేరు' వంటి నినాదాలతో హోరెత్తించారు. మరోవైపు.. గురువారం ఊమెన్ చాందీ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతారని ఏఐసీసీ ట్వీట్ చేసింది. అలాగే పతనంతిట్టలో ఓ చిన్నారి రోడ్డు పక్కన యూనిఫాంలో నిల్చొని.. 'ఐ లవ్ యూ చాందీ తాత.. మిమ్మల్ని మిస్ అవుతున్నా' అని ప్లకార్డును పట్టుకుని కనిపించింది. మరోవైపు.. చాందీ పార్థివదేహానికి కొట్టాయంలో కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్?, సినీ నటులు మమ్ముట్టి, సురేశ్ గోపీ నివాళు లర్పించారు. చాందీ పార్థివదేహాన్ని తీసుకొచ్చే వాహనం బెంగళూరు నుంచి కొట్టాయంకు 24 గంటలు ఆలస్యంగా వచ్చింది. కాగా కేరళ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ ఊమెన్ చాందీ(79) మంగళవారం



కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే...




### బంగాళాఖాతంలో అల్పపీడనం...

# తెలంగాణలో నేడు అత్యంత భారీ వర్షం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 20:** ఒడిశా తీర ప్రాంతాన్ని ఆనుకుని వాయవ్య బంగళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. రాగల రెండు మూడు రోజుల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా ఒడిశా తీరం వెంబడి నిదానంగా పయనించనుంది. అదే సమయంలో నైరుతి రుతుపవన ద్రోణి స్థిరంగా కొనసాగుతోందని ఐఎండీ వివరించింది.

ఈ క్రమంలో, ఏపీకి భారీ వర్ష సూచన చేసింది. రాగల 5 రోజుల్లో కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు, మిగతా చోట్ల విస్తారంగా వర్షాలు పడతాయని వెల్లడించింది. ఇక, తెలంగాణలో నేడు అత్యంత భారీ వర్షం కురుస్తుందని, ఈ నెల 21 నుంచి 24 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ పేర్కొంది.



## తెలంగాణ ఎన్నికల విషయంలో మాయావతి.. ఏమన్నారంటే...?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 20:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విషయంలో బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) అధినేత్రి మాయావతి కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని ప్రకటించారు. తెలంగాణతో పాటు త్వరలో ఎన్నికలు జరుగునున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తిస్‌గఢ్ రాష్ట్రాల్లోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగానే వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లోనూ ఉత్తరప్రదేశ్‌లో ఎలాంటి పొత్తులు లేకుండానే ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు పేర్కొన్నారు.

ప్రతిపక్షాలు అధికారికంగా 26 పార్టీల I.N.D.I.A కూటమి ఏర్పాటు, అధికార బీజేపీ నేతృత్వంలోని 38 పార్టీల ఎన్‌డీఏ సమావేశాన్ని నిర్వహించిన ఒక రోజు తర్వాత.. బీఎస్పీ చీఫ్ మాయావతి తన పార్టీ ఏ పక్షంతోనూ కలిసి వెళ్లదని, రెండింటికీ దూరంగా ఉంటుందని, రానున్న ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తుందన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆమె ఈ విధమైన ప్రకటన చేశారు. అయితే హర్యానా, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో మాత్రం ప్రాంతీయ పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఇంకా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 'కులతత్వ, పెట్టుబడిదారీ' పార్టీలతో పొత్తు పెట్టుకుందని ఆరోపిస్తూ, బీజేపీ ఎన్‌డీఏని బలపరుస్తోందని.. అయితే 'వారి విధానాలు ముస్లిం, దళితులకు వ్యతిరేకం' మని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని 2014లో బీజేపీ హామీ ఇచ్చిందని, అది నేటికి నెరవేర్చలేదని, కాంగ్రెస్ కూడా అంతేనని మాయావతి అన్నారు.



# మణిపూర్ ఘటనపై కేటీఆర్ ఫైర్..

## మరీ ఇంత అనాగరికమా? అంటూ ట్వీట్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 20:** జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో ఇంకా అక్కడక్కడ హింసాత్మక ఘటనలు చోటుచేకుంటున్నాయి. వాటికి ఇంకా అడ్డుకట్ట పడకముందే రాష్ట్రంలో జరిగిన మరో ఘటన దేశంలో సంచలనం రేపింది. ఇద్దరు మహిళలను నగ్నంగా నడి వీధిలో ఊరేగిస్తూ తీసుకెళ్తున్న ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి.

అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు దీనిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాజాగా, ఈ వీడియోను తొలగించాలంటూ కేంద్రం ఆదేశించింది.

ఈ వీడియోపై తాజాగా తెలంగాణ మంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. మరీ ఇంత అనాగరికమా? అంటూ ట్వీట్ చేశారు. దేశంలో అనాగరికత సాధారణ స్థాయికి ఎలా మారిపోయిందో చెప్పేందుకు ఇదో ఉదాహరణ అని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని భయానక హింసాకాండ, అదుపులో లేని శాంతిభద్రతలను కేంద్రం మౌనంగా చూస్తోందని మండిపడ్డారు. మణిపూర్ లో ఇలాంటి దారుణ ఘటనలు జరుగుతున్నా కేంద్రం పెద్దలు స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.



### లోక్‌సభలో సోనియా వద్దకు మోదీ..

# ఆరోగ్యంపై ప్రధాని మోదీ ఆరా

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 20:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఇయ్యాల ఉదయం మొదలైన విషయం తెలిసిందే. లోక్‌సభ కార్యకలాపాల ప్రారంభానికి ముందు కాంగ్రెస్ నేత సోనియా గాంధీని ప్రధాని నరేంద్ర మోదీ పలుకరించారు. సోనియా గాంధీ కూర్చున్న చోటుకు వెళ్లి.. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో 'నేను బాగున్నాను' అని సోనియా బదులిచ్చారు. ఇటీవల సోనియా, రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. ఈ విషయాన్ని ప్రస్తావించిన మోదీ.. తర్వాత ఆమె ఆరోగ్యం గురించి వాకబు చేశారు.

## లోక్‌సభలో వాయిదా తీర్మానం ఇచ్చిన బీఆర్ఎస్

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 20:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఇయ్యాల ప్రారంభమయ్యాయి. ఇటీవల మరణించిన పార్లమెంటు సభ్యులకు నివాళి అర్పించిన తర్వాత ఇరు సభలు మధ్నాహ్నానికి వాయిదా పడ్డాయి. మరోవైపు మణిపూర్ అల్లర్లపై లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానాన్ని ఇచ్చింది. లోక్ సభ సెక్రటరీ జనరల్ కు బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు ఈ తీర్మానాన్ని ఇచ్చారు. మణిపూర్ హింసాకాండపై ప్రధాని మోదీ ప్రకటన చేయాలని తీర్మానంలో బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. మరోవైపు మణిపూర్ హింసపై ట్విట్టర్ ద్వారా కేటీఆర్ స్పందిస్తూ... మణిపూర్ హింస అంశాన్ని పార్లమెంటు ఉభయసభల్లో బీఆర్ఎస్ సభ్యులు లేవనెత్తుతారని చెప్పారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం సరైన రీతిలో స్పందించాలని డిమాండ్ చేస్తారని అన్నారు. మణిపూర్ లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.




### పిల్లలు స్కూల్‌కు వెళ్లిన తర్వాత

# సెలవు ప్రకటిస్తారా.. ధన్యవాదాలు అంటూ సెటైర్లు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 20:** తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం అత్యంత భారీస్థాయిలో వర్షాలు పడుతున్నాయి. దీంతో తెలంగాణలో విద్యాసంస్థలకు నేడు, రేపు సెలవు ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం. అయితే ఆలస్యంగా ప్రకటన చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, విపక్ష నాయకులు మండిపడుతున్నారు. తమ పిల్లలను స్కూల్స్, కాలేజీలకు పంపించిన తర్వాత ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో విద్యాసంస్థల యాజమాన్యాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయంలో పడిపోయారు.సూల్స్ వెళ్లిన విద్యార్థులను యాజమాన్యాలు తిరిగి పంపిస్తుండడంతో పేరెంట్స్ ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ముందుగానే సెలవు ప్రకటించివుంటే ఈ బాధలు ఉండేవి కావన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అటు విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా తరగతులు కొనసాగించాలా, విద్యార్థులను ఇంటికి పంపించివేయాలా అనే సందిగ్దంలో పడిపోయాయి. ప్రభుత్వం ముందుగానే సెలవు ఇచ్చివుంటే స్కూల్స్ తెరిచేవాళ్లం కాదని అంటున్నాయి.కాగా, ప్రభుత్వం ఆలస్యంగా సెలవు ప్రకటించడంపై దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ట్విటర్ లో వ్యంగ్యంగా స్పందించారు. "గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను చూస్తూ ఉదయం 9 గంటలకు స్పందించి సెలవులు ప్రకటించాలని ఈరోజు ఫాంహౌజ్ నుండి ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. పిల్లలు స్కూల్ కు వెళ్లిన తర్వాత నిద్ర లేచి విద్యాలయాలకు సెలవులు ప్రకటించిన విద్యా శాఖ మంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు" అంటూ రెండు ట్వీట్లు చేశారు. అటు సోషల్ మీడియాలోనూ ప్రభుత్వ తీరుపై నెటిజనులు సెటైర్లు వేస్తున్నారు.



## సాయి సన్నిధిలో హన్మంతన్న....

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 20:** మాజీ ఎంపీ వి. హనుమంతరావు ఇయ్యాల బాగ్ అంబర్ పేట డీడీ కాలనీ సాయిబాబా ఆలయంలో బాబాని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హన్మంతన్న వెంట టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, శర్మ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



### ఆ ఇళ్లు ముట్టుకుంటే కూలిపోయేలా ఉన్నాయి..

# సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ ఆగ్రహం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 20:** బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అరెస్ట్ పై బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. కిషన్ రెడ్డి అరెస్టును ఆయన ఖండించారు. కిషన్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారని పోలీసులపై మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మోనార్క్ లా వ్యవహరిస్తున్నారు అని బండి సంజయ్ ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వాళ్ళను అణిచివేస్తున్నారు అని సీరియస్ అయ్యారు. కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తే తప్పేంటి? డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని ఇచ్చారు? ఎన్ని కట్టిచ్చారు? పీఎంఏవై కింద ఇచ్చిన ఇళ్ళను పూర్తి చేశాం అని కేంద్రానికి నివేదిక ఇచ్చిన కేసీఆర్.. లబ్ధిదారుల లిస్ట్ ఎందుకివ్వడం లేదని కేంద్రం ప్రశ్నిస్తే ఎందుకు స్పందించడం లేదు? మీరు కట్టిచ్చిన ఇళ్ళను చూసేందుకే బీజేపీ నాయకులు వెళ్తే ఎందుకు అడ్డుకుంటున్నారు? డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై కేసీఆర్ చూపిన గ్రాఫిక్స్ కు, కట్టిన ఇండ్లకు పొంతనే లేదు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నా పాదయాత్రలో సందర్శించా. అవి ముట్టుకుంటే కూలిపోయేలా ఉన్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అక్రమ దందాలకు నిలయంగా మారాయి.అరెస్టులు, గృహ నిర్బంధాలు కేసీఆర్ నియంత పాలనకు నిదర్శనం. కేసీఆర్ ఇకనైనా మోనార్క్ బుద్దులు మానుకోవాలి. అరెస్టులు చేసినంత మాత్రాన బీజేపీ వెనక్కి పోదు. ప్రజలు కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఎంపీల అరెస్టులపై పార్లమెంటులో ప్రివిలేజ్ నోటీసులు కూడా ఇచ్చాము" అని ఎంపీ బండి సంజయ్ అన్నారు.

## వర్షాల ఎఫెక్ట్.. పరీక్షలు వాయిదా వేసిన ఓయూ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 20:** హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురు, శుక్ర వారాలు రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీల గేట్లు తెరుచుకోవు. దీంతో గురు, శుక్ర వారాల్లో జరగాల్సిన పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) ప్రకటించింది. ఈ పరీక్షలను తిరిగి ఎప్పుడు నిర్వహించాలనే విషయాన్ని త్వరలో తెలియజేస్తామని అధికారులు వెల్లడించారు. వర్షాల నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో పరీక్షలను వాయిదా వేసినట్లు ఓయూ అధికారులు తెలిపారు. వాయిదా వేసిన పరీక్షలకు సంబంధించి రీషెడ్యూల్‌ను త్వరలో ఓయూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



## ఎన్డీయే, విపక్ష ఇండియా రెండు కూటముల్లో చేరని 11 పార్టీలు ఇవే..

### తటస్థంగా ఉన్న 91 మంది ఎంపీలు!

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూలై 20:** నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైయ్యాయి. మరోవైపు అధికార ఎన్డీయే, విపక్ష ఇండియా (యూపీఏ కొత్త పేరు) కూటమిలలో సరికొత్త మిత్రుల కలయిక, కొత్త పొత్తులు కుదిరిన నేపథ్యంలో ఈ సమావేశాలు మరింత రంజుగా కొనసాగుతున్నాయి సమావేశాలు కొనసాగినన్ని రోజులు ప్రతిరోజు భేటీ కావాలని, తదుపరి కార్యాచరణను ఎప్పటికప్పుడు రూపొందించుకోవాలని విపక్ష కూటమి



నిర్ణయించింది. ఇంకోవైపు ప్రస్తుతం ఉన్న ఎన్డీయే, ఇండియా కూటముల్లో 65 పార్టీలు ఉన్నాయి. ఎన్డీయేలో 39 పార్టీలు, ఇండియా కూటమిలో 26 పార్టీలు ఉన్నాయి. 11 పార్టీలు మాత్రం ఏ కూటమిలో లేకుండా తటస్థంగా ఉన్నాయి. వీటిలో ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన వైసీపీ, బీఆర్ఎస్, టీడీపీ, ఎంఐఎంలతో పాటు బిజూ జనతాదళ్, బీఎస్పీ, శిరోమణి అకాలీదళ్, జనతాదళ్ (ఎస్), ఏఐయూడీఎఫ్, ఆర్ఎల్పీ, శిరోమణి అకాలీదళ్ (మాన్) ఉన్నాయి. ఈ పార్టీలకు 91 మంది ఎంపీల బలం ఉంది.

# దద్దరిల్లిన పార్లమెంట్?..

## మణిపుర్ అంశంపై చర్చకు విపక్షాల పట్టు.. ఉభయ సభలు రేపటికి వాయిదా

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూలై 20:** మణిపుర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై పార్లమెంటు దద్దరిల్లింది. తక్షణమే అన్ని కార్యకలాలను రద్దుచేసి మణిపుర్ ఘటనపై చర్చ కోరుతూ విపక్షాలు పెద్దపెట్టున నినానాలు చేశాయి. ఈ క్రమంలో ఎలాంటి చర్చ జరగకుండానే ఉభయసభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

మణిపుర్‌లో మహిళలను నగ్నంగా ఉరేగించిన ఘటన వర్షాకాల సమావేశాల తొలిరోజు పార్లమెంటు ఉభయసభలను కుదిపేసింది. సభా కార్యకలాపాలను పూర్తిగా రద్దు చేసి మణిపుర్ అంశంపై చర్చకు విపక్షాలు పట్టుబట్టగా వాయిదాలపర్వం చోటుచేసుకుంది. మొదట ఉదయం 11 గంటలకు సమావేశమైన ఉభయసభలు.. ఇటీవల మరణించిన సభ్యులకు నివాళులర్పించాయి. తర్వాత రాజ్యసభ మధ్యాహ్నం 12 గంటలకు, లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడ్డాయి. రాజ్యసభ తిరిగి ప్రారంభం కాగానే మణిపుర్ అంశంపై చర్చ చేపట్టాలని కోరుతూ విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. తక్షణమే ఈ అంశంపై రూల్ 267 కింద చర్చ చేపట్టాలని రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కడ్‌ను డిమాండ్ చేశారు. స్వల్పకాలిక చర్చ కోసం ఎనిమిది మంది సభ్యులు ఇచ్చిన నోటీసులను ఆయన అంగీకరించగా... 267 కింద చర్చ చేపట్టాలంటూ అన్ని విపక్షాల సభ్యులు ఆందోళనకు దిగారు. ఈ అంశంపై చర్చకు ఎలాంటి అభ్యంతరం లేదని రాజ్యసభాపక్ష



నేత పీయూష్ గోయల్ తెలిపారు. సభా కార్యకలాపాలన్నింటినీ రద్దుచేసి మణిపుర్ అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. మొదట ప్రధాని మోదీ సభలో ప్రకటన చేయాలని ఆయన పట్టుబట్టారు. తృణమూల్ సభ్యుడు డెరెక్ ఒబ్రియెన్ కూడా ఇదే విధంగా చర్చకు డిమాండ్ చేశారు. తక్షణమే ప్రధాని మోదీ ప్రకటన సహా చర్చ కోసం విపక్ష సభ్యులు పెద్దపెట్టున నినాదాలు చేయగా సభ మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది. తిరిగి సమావేశమైన తర్వాత కూడా విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించగా శుక్రవారానికి వాయిదా పడింది.

లోక్?సభలోనూ అదే తీరు..

మణిపుర్ ఘటనపై విపక్షాల ఆందోళనలతో లోక్‌సభ కూడా శుక్రవారానికి వాయిదా పడింది. సభా కార్యకలాపాలను రద్దుచేసి మణిపుర్ ఘటనపై చర్చకు విపక్షాలు పట్టుబట్టాయి. ఈ అంశంపై చర్చకు సిద్ధమన్న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి... చర్చ ప్రారంభిస్తే హోంమంత్రి అమిత్ షా ఒక ప్రకటన చేస్తారని తెలిపారు. అయినప్పటికీ విపక్షాలు ఆందోళన కొనసాగించగా సభ శుక్రవారానికి వాయిదా పడింది.



## హృదయ విదాకర ఘటన..

### 6 నెలల పసికందుతో సహా మొత్తం కుటుంబం దహనం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క, జూలై 20:** రాజస్థాన్‌లో హెూర ఘటన జరిగింది. గుర్తు తెలియని అగంతకులు ఒకే కుటుంబానికి చెందిన నలుగురిని దారుణంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాలను వారి ఇంట్లోనే ఉంచి ఇల్లు మొత్తం తగలబెట్టారు. మృతుల్లో ఆరు నెలల పసికందు కూడా ఉంది. ఆ దారుణ ఘటన రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ సొంత జిల్లాలో చోటుచేసుకోవడంతో రాజకీయంగా తీవ్రదుమారం లేపింది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష బీజేపీ వర్గాలు ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ దారుణ సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఇంటి నుంచి పొగలు వస్తుండటంతో స్థానికులు పోలీసులకి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గుర్తుపట్టలేనంతగా కాలిపోయి నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతులను పునారామ్ (55), భాప్రీ దేవి (50), దాపు (మేనకోడలు)లుగా గుర్తించారు. ఇంటి ప్రాంగణంలో మరో హృదయవిదారక దృశ్యం కనిపించింది. ఒక మృతదేహం పక్కన నల్లటి బూడిద ముద్ద కనిపించింది. మృతురాలి కుమార్తె ఆరు నెలల పసికందుగా గుర్తించారు. కుటుంబంలోని అందరినీ మొదట గొంతు కోసి, తర్వాత ఇంటిని తగలబెట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ హత్యలకు కారణం ఏమై ఉంటుందనేది ఇంకా తెలియరాలేదు. వ్యక్తిగత కక్షల వల్ల హత్యలు జరిగాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మణిపూర్ మహిళల ఊరేగింపు..

## భారతీయులు అందరికీ సిగ్గుచేటు: మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 20:** మణిపూర్‌లో కొంతకాలంగా జరుగుతున్న హింసపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారిగా స్పందించారు. వర్షాకాల సమావేశాల నేపథ్యంలో ఇయ్యాల గురువారం పార్లమెంట్ కు వచ్చిన ప్రధాని.. కేంద్ర మంత్రులతో కలిసి మీడియాతో మాట్లాడారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియోపై మోదీ స్పందించారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం తెలిశాక తన హృదయం ఆవేదనతో నిండిపోయిందని చెప్పారు. ఈ అమానుష సంఘటన భారతీయులందరికీ సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలకు సంబంధించి.. ముఖ్యంగా మహిళల రక్షణకు సంబంధించి పటిష్ఠమైన చర్యలు



తీసుకోవాలంటూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మోదీ సూచించారు. మణిపూర్ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన మోదీ.. మహిళలపై వేధింపులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తేల్చిచెప్పారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని వదలబోమని, చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చూస్తామని స్పష్టం చేశారు.

## గిన్నీస్ రికార్డ్ కోసం ఏడు రోజులూ

## ఆపకుండా ఏడ్చాడు...సీన్ కట్ చేస్తే...?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 20:** ప్రపంచంలో అనేకమంది వ్యక్తులు తమ పేర్లు రికార్డుల్లో నమోదు చేసుకోవాలని కొన్ని పిచ్చి పనులు చేస్తుంటారు. వాటి వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. కొందరైతే పులిని చూసి నక్క వాత పెట్టుకుందన్న తంతుగా ఇతరుల రికార్డులను బ్రేక్ చేయాలని ప్రయత్నం చేసి కూడా ఇబ్బందుల పాలవుతుంటారు. నైజీరియాలో ఓ వ్యక్తి సాధించిన రికార్డును బద్దలు కొట్టాలనే ఆశతో ఓ వ్యక్తి ఏడు రోజులు ఆపకుండా ఏడ్చాడు. ఫలితంగా కంటిచూపును కోల్పోయాడు. టెంబు ఎబెరే అనే వ్యక్తి ఏడ్వడంలో ప్రపంచ రికార్డు సాధించాలని నాన్ స్టాప్‌గా 7 రోజులు ఏడ్చి తన కంటి చూపును కోల్పోయాడు. కంటి చూపును కోల్పోవడానికి ముందు తలనొప్పి, ముఖం



వాపు, కళ్లు ఉబ్బిపోయి బాధపడ్డాడట. అతను గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారు పరిగణనలోకి తీసుకోలేదట.టెంబు ఎబెరే మాత్రమే కాదు చాలామంది నైజీరియన్లు పలు రికార్డులు బద్దలు కొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. 26 చాలా మంది నైజీరియన్లు రికార్డులను బద్దలు కొట్టడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారట. మేలో హిల్డా బాసి అనే చెఫ్ 100 గంటల పాటు నైజీరియన్ వంటకాలను వండటానికి ప్రయత్నించారు. 26 ఏళ్ల వ్యక్తి 93 గంటల 11 నిమిషాల పాట వంట చేసి 2019 లో భారతదేశంలో ఉన్న వంట మారథాన్ రికార్డును బద్దలు కొట్టాడు. అయితే తాజాగా కంటిచూపును పోగొట్టుకున్న వ్యక్తిని ఉద్దేశించి గిన్నిస్ వరల్డ్ యాజమాన్యం ఇలాంటి వెర్రి ప్రయత్నాలు చేయవద్దని నైజీరియన్లను కోరిందట.

## మణిపూర్ ఘటనపై ఇన్నాళ్లు మౌనం..

## ఇప్పుడు అందుకే మోదీ స్పందించారు: అసదుద్దీన్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ , జూలై 20:** మణిపూర్‌లో ఇద్దరు మహిళలను కొందరు దారుణంగా హింసిస్తూ, నగ్నంగా ఊరేగించి, వీడియోలు తీసిన ఘటన దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. దీనిపై ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. మణిపూర్ లో హింసపై ఇన్ని రోజులుగా మౌనంగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు ఆ వీడియో వైరల్ కాగానే స్పందించారని చెప్పారు.ఇప్పుడు ఆ వీడియో వైరల్ కావడం వల్లే ఆ ఘటనపై మోదీ బలవంతంగా స్పందించాల్సి వచ్చింది. మణిపూర్ లో మారణహెూమం కొనసాగుతూనే ఉంది. ముఖ్యమంత్రిని తొలగించి, ప్రధాని సీబీఐ విచారణకు ఆదేశాలు జారీ చేస్తేనే న్యాయం జరుగుతుంది ” అని అసదుద్దీన్ ఒవైసీ చెప్పారు. మణిపూర్ లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటుంటే మోదీ దీనిపై స్పందించకుండా విదేశీ పర్యటనల్లో హాయిగా పాల్గొంటున్నారని కొన్ని రోజుల క్రితం



కాంగ్రెస్ కూడా విమర్శలు గుప్పించింది.కాగా, మణిపూర్ మహిళలపై కొందరు అఘాయిత్యానికి పాల్పడ్డ ఘటనపై మోదీ స్పందిస్తూ.. తాను చాలా బాధపడ్డానని, మణిపూర్ కుమార్తెలపై అఘాయిత్యానికి పాల్పడ్డవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని చెప్పారు. ఆ ఘటన దేశానికే సిగ్గుచేటని పేర్కొన్న విషయం తెలిసిందే.

## డేరా బాబాకు మరోసారి పెరోల్..20 నెలల్లో ఇది ఐదోసారి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 20:** స్వయం ప్రకటిత దేవుడు డేరా సచ్చా సౌదా చీఫ్ రామ్ రహీమ్‌కు మరోసారి పెరోల్ మంజూరైంది. ఈసారి, బెయిల్ వ్యవధి 30 రోజులు. అతను ప్రస్తుతం రోథక్‌లోని సునారియా జైలులో ఉన్నాడు. పెరోల్ కోసం అతని దరఖాస్తును అంగీరించడంతో... ఈ సాయంత్రం వరకు బెయిల్ బాండ్ ప్రక్రియ పూర్తి కానున్నట్టు తెలుస్తోంది. అంటే వివాదాస్పద, శిక్షార్హుడైన రామ్ రహీమ్.. సిర్సా ఆశ్రమాన్ని సందర్శించడానికి కోర్టుకు అనుమతి ఇవ్వకపోవడంతో.. బాగ్‌పత్‌లోని బర్వానాలోని తన యూపీ ఆశ్రమానికి వెళ్లనున్నట్టు సమాచారం.

రామ్ రహీమ్‌కు పెరోల్ మంజూరు కావడం గత 20 నెలల్లో ఇది ఐదవసారి. అంటే తొమ్మిది నెలల కంటే తక్కువ వ్యవధిలో మూడోసారన్న మాట.

అంతకుముందు, హర్యానా పంచాయితీ ఎన్నికలు, అడంపూర్ అసెంబ్లీ ఉపఎన్నికలకు ముందు అతను అక్టోబర్ 2022లో 40 రోజుల పెరోల్‌పై విడుదలయ్యాడు. అతను మొదటిసారిగా అక్టోబర్ 24, 2020న పెరోల్ పొందాడు. 30 నెలలు లేదా రెండున్నరేళ్లలో అతనికి పెరోల్ మంజూరు కావడం ఇది ఏడోసారి. ఈ సందర్భంగా మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ స్వాతీ మాలీవాల్ ట్వీట్ చేశారు. మణిపూర్ లో ఇటీవల జరిగిన ఘటనతో దేశమంతా ఆగ్రహంతో ఉన్నారని, ఈ క్రమంలోనే రామ్ రహీమ్ కు హర్యానా కోర్టు పెరోల్ ఇచ్చిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అత్యాచారం, హత్య కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష..

ఇద్దరు మహిళా అనుచరులపై అత్యాచారం చేసిన కేసులో పంచకులలోని ప్రత్యేక సీబీఐ



కోర్టు 2017 ఆగస్టులో సిర్సా బాబాను దోషిగా నిర్ధారించింది.

2003లో పంజాబ్, హర్యానా హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు సీబీఐ కేసు నమోదు చేసి, గతంలో కురుక్షేత్రలోని సదర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తును చేపట్టింది. ప్రస్తుతం అతను అత్యాచారం, హత్య కేసులో 20 ఏళ్ల జైలు శిక్షను అనుభవిస్తున్నాడు.

## అమ్మనా నేపాలీ... బోర్డర్ దాటితే అంతేనా...?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 20:** చాలా మంది తమ ఇళ్ళలో నేపాలీలను వాచ్మెన్‌గా పెట్టుకుంటున్నారు. సంవత్సరాల తరబడి ఇంటికి కాపలా కాస్తున్న నేపాలీలే.. చివరికి అదే ఇంటికి కన్నం వేస్తున్నారు. మరి ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉండే ప్రజలు ఎక్కువగా నేపాలీ వాచ్ మెన్‌లను పెట్టుకుంటారు. ఎక్కువగా చోరీలు కూడా హైదరాబాద్‌లో చేస్తున్నారు నేపాలీ ముఠాలు. తాజాగా సికింద్రాబాద్‌లో ఐదు కోట్ల రూపాయల నగదు దోచుకెళ్ళారు నేపాల్ గ్యాంగ్. ఈ ముఠా సభ్యులను పట్టుకునేందుకు దాదాపు పది రోజులు సమయం పట్టింది పోలీసులకు.. హైదరాబాద్ నుండి మొదలుపెడితే పూనే, లక్నో మీదగా ఇండోనేపాల్ బార్డర్ వరకు వెళ్లిపోయారు నిందితులు.హైదరాబాదులో కొట్టేసిన సొత్తు మొత్తం నేపాల్‌కు చేర్చడం వీరి లక్ష్యం. నేపాల్ కు వెళ్లేందుకు మార్గమధ్యలో వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న తమ ముఠా సభ్యులను కలుస్తారు. అదే తరహాలో హైదరాబాదులో ఈ నెల 9న స్టీల్ వ్యాపారి విజయ్ గోపాల్ ఇంట్లో చోరీ చేశారు నిందితులు. బాధితులది ఉమ్మడి కుటుంబం కావటంతో ఇంట్లో భారీ ఎత్తున బంగారం నగదు ఉన్నాయని గ్రహించాడు నేపాలీ వాచ్మెన్ కమల్. కుటుంబ సభ్యులంతా మొయినాబాద్ లోని ఫామ్ హౌస్ కి వెళ్లిన సందర్భాన్ని ఆసరాగా తీసుకొని ఇంట్లో 5 కోట్లకు విలువ చేసే నగదు, బంగారాన్ని ఎత్తుకెళ్లారు. హైదరాబాదు నుండి కూకట్పల్లికి బస్సులో వెళ్లారు నిందితులు. అక్కడినుండి నేరుగా




పూణే కి వెళ్లిపోయారు. అయితే నిందితులు బార్డర్ దాటి నేపాల్ వెళ్ళిపోతే ఎలాంటి ఉపయోగం వుండదని పోలీసులు ముందుగానే గ్రహించారు. దీంతో నిందితులు బార్డర్ దాటకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు హైదరాబాద్ పోలీసులు.



## పళ్లు తోముకుంటూ...

## టూత్‌బ్రష్ మింగేశాడు..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 20:** సాధారణంగా పిల్లలు నాణేలు, ఉంగరాలు వంటి చిన్న వస్తువులను మింగుతుంటారు. ఐతే రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఓ వ్యక్తి పళ్లు తోముకుంటూ ఏకంగా 12 సెంటీమీటర్ల టూత్ బ్రష్‌ను మింగేశాడు.ఉదయ్‌పూర్‌లోని చిత్తోర్‌కు చెందిన గోపాల్‌సింగ్‌రావు (53) అనే వ్యక్తి పళ్లు తోముకుంటూ ఉండగా టూత్‌బ్రష్ గొంతులోకి వెళ్లిపోయింది. తేరుకునేలోపే బ్రష్ మరింత లోతుగా జారి పొట్టలోకి వెళ్లిపోయింది. దీంతో ఊపిరాడక అవస్తపడుతుండటంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటీన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఐతే అక్కడి వైద్యులకు టూత్ బ్రష్ తొలగించడం సాధ్యం కాలేదు. దీంతో జీబీహెచ్ అమెరికన్ హాస్పిటల్‌కి తరలించారు. సీటీ స్కాన్ చేయగా బ్రష్ పొత్తికడుపు భాగంలో ఇరుక్కుపోయినట్లు గుర్తించారు. సర్జన్ డాక్టర్ శశాంక్ జె త్రివేది బృందం ఎండోస్కోపిక్ విధానంతో దాన్ని తొలగించాలని నిర్ణయించారు.దీంతో ఆపరేషన్ లేకుండానే వైద్యులు టూత్ బ్రష్‌ను నోటి ద్వారా బయటికి తీశారు. ఇలాంటి సంఘటనలు చాలా అరుదుగా జరుగుతుంటాయని డాక్టర్ శశాంక్ తెలిపారు. ప్రపంచంలో ఇప్పటివరకు కేవలం యాభై మాత్రమే టూత్ బ్రష్ మింగిన సంఘటనలు జరిగాయన్నారు. ఐతే ఎలాంటి ఆపరేషన్ లేకుండా టూత్‌బ్రష్‌ను తొలగించడం రాజస్థాన్‌లో ఇదే తొలిసారని తెలిపారు. రోగిని ఒకరోజు ఐసీయూలో ఉంచి డిశ్చార్జ్ చేశారు. కాగా ఈ కేసు జనరల్ ఆఫ్ సర్జరీలో ప్రచురణ నిమిత్తం ప్రపంచ ఆరోగ్య సంస్థ రికార్డుల్లో నమోదు కోసం సంపినట్లు డాక్టర్ శశాంక్ పేర్కొన్నారు.

## త్వరలో రోబోలతో సెక్స్....

## ఇంటర్వ్యూలో గూగుల్ మాజీ ఎగ్జిక్యూటివ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 20:** కృత్రిమ మేధ ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఆ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇక రాబోయే రోజుల్లో మనకు శృంగార సౌఖ్యాలను కూడా కల్పించనున్నది. ఏఐ ఆధారిత సెక్స్ రోబోలు నిజమైన లైంగిక భాగస్వామినలా వ్యవహరిస్తాయని గూగుల్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా చేసిన మొహమ్మద్ గవాదత్ తెలిపారు. ఇటీవల ఆయన యూట్యూబ్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇంపాక్ట్ థియరీ ఇంటర్వ్యూలో కృత్రిమ మేధ వల్ల కలిగే శృంగార భావాల గురించి ఆయన వెల్లడించారు. శృంగార భాగస్వామి ఎలా మనల్ని రంజింప చేస్తారో.. ఆ రీతిలోనే ఏఐ ఆధారిత సెక్స్ రోబోలు కూడా మనల్ని థ్రిల్ చేస్తాయని గవాదత్ ఆ ఇంటర్వ్యూలో తెలిపారు. నిజమైన భాగస్వామితో ఎంత ఎంజాయ్ చేస్తామో.. ఆ స్థాయిలోనే సెక్స్ రోబోలు కూడా మనల్ని మైమరిపింప చేస్తాయట. వర్చువల్ రియాల్టీ హెడ్‌సెట్స్‌తో ఇలాంటి అనుభవాలు మనకు కలుగుతాయని గవాదత్ తెలిపారు. కృత్రిమ మేధ అభివృద్ధి చెందుతున్నా కొద్దీ.. నిజమైన, అవాస్తవిక బంధాల మధ్య వ్యత్యాసం తగ్గుతుందన్నారు.



మనుషుల్లో ఉండే ప్రేమ, ఇతర భావాలకు సంబంధించిన ఎమోషన్స్ కనుమరుగవుతాయన్నారు. యాపిల్ కంపెనీకి చెందిన విజన్ ప్రో, లేదా క్వెస్ 3 లాంటి ప్రత్యేకమైన హెడ్‌సెట్స్ తో మనుషులు కృత్రిమ రీతిలో సంభోగ ఆనందాన్ని పొందవచ్చు అని గవాదత్ అన్నారు. అయితే ఇలాంటి హెడ్‌సెట్స్‌తో ఏఐ ఆధారంగా.. నిజంగానే మనం సెక్స్ రోబోలతో ఇంటరాక్ట్ చేస్తున్నట్లు ఉంటుందన్నారు. ఒకవేళ ఏఐతో మనం మనుషుల ఎమోషన్స్‌ను సృష్టించగలిగితే, అప్పుడు ఏది నిజమో, ఏది కాదో చెప్పడం కష్టమని ఆయన అన్నారు. టెక్నాలజీ నేరుగా మన మెదళ్లతో కనెక్ట్ అవుతుందని, దీని వల్ల మనం నేరుగా మనకు కావాల్సిన వ్యక్తితో మాట్లాడుతున్నామన్న భ్రమ కలుగుతుందన్నారు. ఇలాంటి సందర్భాల్లో మనకు నిజమైన భాగస్వామి అవసరం రాదు అని, అప్పుడు కృత్రిమ రీతిలోనే శృంగారాన్ని ఎంజాయ్ చేస్తామని ఆయన అన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



# వావ్ మృణాల్ .. బ్లాక్ డ్రెస్‌లో బ్లాస్టింగ్ స్టిల్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 20:** ఇదివరకు మృణాల్ ఠాకూర్ అంటే తెలియని పేరు అనేవారు.. కానీ ఇప్పుడు సీత రామం హీరోయిన్ తెలుగు ఆడియెన్స్ కు ఠక్కున గుర్తుకొస్తుంది ఈ ముద్దుగుమ్మ.. సీతారామం సినిమాతో మృణాల్‌కు తెలుగులో అవకాశాలు వెల్లు వెత్తుతున్నాయి.







# అందానికే అందం..

## రెడ్ డ్రెస్‌లో ఆహా అనేలా శీతల్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 20:** యూట్యూబ్ ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని పేరు శీతల్ గౌతమన్. యూట్యూబ్ సిరీస్, షార్ట్ ఫిలిమ్స్ తో ప్రేక్షకులను అలరిస్తుంది.

1998లో హైదరాబాద్‌లో జన్మించింది ఈ ముద్దుగుమ్మ. పాతికేళ్ల ఈ చిన్న తన అందం, నటనతో కుర్రాళ్ల మనసు దోచేస్తుంది ఈ ముద్దుగుమ్మ. తన బెస్ట్ ఫ్రెండ్ షణ్ముఖ్ తో మేరీయింగ్ యువర్ ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ సిరీస్‌తో ఆకట్టుకుంది.


తర్వాత కుందనపు బొమ్మ, సఖియా సీజన్ 1 & 2, మోర్ థన్ ఫ్రెండ్స్ వంటి సిరీస్ లో చేసింది. ప్రస్తుతం రెసిపీ అనే ఓ యూట్యూబ్ వెబ్ సిరీస్ లో నటిస్తుంది ఈ వయ్యారి.

## చూసి ముర్వాలె.....



# బ్లాక్ అవుట్ ఫిట్‌లో నభా నటేష్... ట్రెండ్ అవుతున్న లేటెస్ట్ పిక్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 20: సరికొత్త లుక్స్ లో పోరగాళ్ల మనసులు దోచుకుంటూ సరికొత్త దారిలో వెళుతోంది ఈ చిన్నది.. అమ్మడి అందాలతో కుర్రకారును షేక్ చేస్తుంది నభా నటేష్. ఈ క్రమంలోనే తాజాగా షేర్ చేసిన బ్లాక్ డ్రెస్ ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# తెలుగులో కార్తీక పేరుతో కాజల్ సిన్మా

## ఎలాంటి పబ్లిసిటీ లేకుండానే రిలీజ్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 20:** టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్.. పెళ్లి తర్వాత కూడా జోరు కొనసాగిస్తోంది. పెళ్లి, ప్రెగ్నెన్సీ తర్వాత కొద్ది రోజులు సినిమాలకు దూరంగా ఉన్న ఈ బ్యూటీ.. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇస్తుంది. ప్రస్తుతం ఆమె నందమూరి నటసింహం బాలకృష్ణ నటిస్తోన్న భగవంత్ కేసరి చిత్రంలో నటిస్తోంది. అలాగే కమల్ హాసన్, శంకర్ రాంబోలో రూపొందుతున్న ఇండియన్ 2 సినిమాలోనూ నటిస్తోంది. ఇవే కాకుండా.. కొద్ది రోజుల క్రితం కాజల్ ప్రధాన పాత్రలో తమిళంలో కరుంగాపియం చిత్రం రూపొందింది. హారర్ థ్రిల్లర్ జోనర్లో నడిచే ఈ సినిమాను ఇటీవల ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ లో రిలీజ్ చేశారు. తమిళంలో మంచి రెస్పాన్స్ అందుకున్న ఈ సినిమా ఇప్పుడు తెలుగులో రాబోతుంది. శ్రీ వెంకటసాయి ఫిలిమ్స్ వారు ఈ సినిమా తెలుగు హక్కులను సొంతం చేసుకున్నారు.కార్తీక పేరుతో ఈ సినిమాను జూలై 21న రిలీజ్ చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ చేశారు. అయితే కొద్ది రోజులుగా ఈ మూవీకి సంబంధించిన ఎలాంటి అప్డేట్ కనిపించడం లేదు. అయితే ఇక ఇప్పుడు మరోసారి ఈ సినిమా రిలీజ్ డేట్ గుర్తుచేశారు మేకర్స్. విడుదల సమయం దగ్గరకు వస్తోన్న సినిమా పబ్లిసిటీ ఏమాత్రం లేదు. ఎలాంటి ప్రచార కార్యక్రమాలు లేకుండా నేరుగా ఈ మూవీని థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారు.



# గ్రీన్ కలర్ డ్రెస్‌లో... సోనాక్షి సిన్హా కెవ్వు కేక...

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 20:** సోనాక్షి సిన్హా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన నటనతో అందరిని ఆకట్టుకున్నది ఈ చిన్నది.. నిత్యం బ్యూటిఫుల్ ఫోటోస్ షేర్ చేస్తూ అందరిని బాగా ఆకట్టుకుంటుంది. తాజాగా షేర్ చేసిన అట్రాక్టివ్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి..

# నయా గేమ్ షురూ చేసిన నాగ్..

## ఆకట్టుకుంటున్న బిగ్ బాస్ 7 ప్రోమో

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 20:** బిగ్ బాస్ బజ్ మొదలై పోయింది. మళ్లీ ఆ ఇంటిపై కన్నేసేందుకు అందర్నీ రెడీ అయిపోమంది. ఇంట్లో సభ్యుల సెలక్షన్స్ కూడా.. మరో పక్క



జరుగుతుందనే టాక్ కూడా వస్తోంది. ఇంకో పక్క థీమ్, సెట్ కూడా.. రెడీ అయిపోంది. లోగో కూడా.. రీసెంట్‌గనే వచ్చేసింది. ఇక దాన్ని ఫాలో చేస్తూనే.. నాగ్ ప్రోమో ఒకటి తాజాగా రిలీజ్ అయింది. ఈ సారి బిగ్ బాస్ కొత్తగా వింతగా.. కాదు.. కుడి ఎడమగా .. మస్త్ మజా ఇచ్చేలా ఉండనుందనే క్లారిటీ అయితే ఈ షో ఫ్యాన్స్‌కు ఇచ్చేసింది. ఎస్ ! బిగ్ బాస్ 6 అయిపోయిన దగ్గర నుంచే.. బిగ్ బాస్ 7 ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ షో హార్డ్ కోర్ ఫ్యాన్స్‌కు..ఇటీవలే లోగో రిలీజ్ తో హింట్ ఇచ్చిన ఈ షో మేకర్స్ తాజాగా ఈ షోకు సంబంధించిన ప్రోమోను రిలీజ్ చేశారు. ఇక ఆ ప్రోమోలోనే.. ఈ సారి బిగ్ బాస్‌లో కుడి ఎడమ థీమ్ ఉంటుందనే క్లారిటీ ఇచ్చారు.

# ట్రీట్‌మెంట్ కోసం సినిమాలకు గ్యాప్ అని చెప్పి..

## ధ్యానం చేసుకుంటూ భక్తిలో మునిగిన సామ్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 20:** సమంత చేస్తున్న ఖుషి సినిమా, సిటాడెల్ షూటింగ్స్ పూర్తవ్వడంతో కొన్నాళ్ళు సినిమాలకు బ్రేక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక సంవత్సరం వరకు సమంత సినిమాలకు బ్రేక్ ఇవ్వబోతున్నాను అని చెప్పడంతో అభిమానులు షాక్ కి గురయ్యారు. సమంత తన ఆరోగ్యంపై ఫోకస్ చేయడానికి, తన మయోసైటిస్



చికిత్సకు అమెరికాకు వెళ్తున్నందునే సమంత కొన్నాళ్ల పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చిందని సమాచారం.


సమంత త్వరలోనే అమెరికాకు వెళ్తుందని, అక్కడే ఆరు నెలలు ఉండి చికిత్స తీసుకొని, పూర్తిగా రికవర్ అయ్యాకే వస్తుందని పలువురు తెలిపారు. అయితే సమంత అమెరికాకు వెళ్లకుండా కోయంబత్తూరులోని ఈషా ఫౌండేషన్ కి వెళ్ళింది. గత రెండు రోజులుగా అక్కడే ఉంటూ అక్కడి ప్రదేశాలను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరిలలో షేర్ చేస్తుంది. తాజాగా సమంత ఈషా ఫౌండేషన్ లో ధ్యానం చేస్తున్న పలు ఫొటోలని తన సోషల్ మీడియాలో షేర్ చేసింది.



# క్రేజీ లుక్స్‌లో కవ్విస్తున్న కృతి సనన్..

## లేటెస్ట్ ఫోటోస్ వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 20:** ఆదిపురుష్ సినిమాలో ప్రభాస్ ప్రక్కన సీతగా నటించిన కృతి సనన్ కొత్త అవతారమెత్తింది. అవును నిజం త్వరలో ఈ ముద్దుగుమ్మ ప్రొడ్యూసర్‌గా మారనుందంటూ వచ్చిన వార్తలు నిజమే చేసేలా తన కొత్త ప్రాజెక్ట్ గురించిన వివరాలు ఇన్‌స్టాలో షేర్ చేసింది. బ్లూ బటర్‌ప్లై ఫిల్మ్స్ అని తన యొక్క ప్రొడక్షన్ హౌస్ పేరు తెలిపింది.





## కేటీఆర్, ట్రాఫిక్ డీసీపీకి డింపుల్ హయతి ప్రశ్నలు..

# హైదరాబాద్‌లో అడుగు బయట పెట్టగలమా?!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 20: టాలీవుడ్ యాక్ట్రెస్ డింపుల్ హయతి.. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే వివాదంతో గత కొంతకాలంగా వార్తల్లో నిలుస్తూ వస్తుంది. ఒకే అపార్ట్మెంట్ లో ఉంటున్న హయతి, డీసీపీ మధ్య కారు పార్కింగ్ విషయంలో వివాదం తలెత్తింది. ఆ గొడవ ఇరువురి పై కేసులు పెట్టుకొని కోర్ట్ వరకు చేరింది. దీంతో ఈ గొడవ మీడియాలో పెద్ద చర్చ అయ్యింది. అసలే ఛాన్స్ లు తక్కువైన సమయంలో డింపుల్ ఏకంగా పోలీసులతో గొడవ పెట్టుకోవడం టాలీవుడ్ లో హాట్ టాపిక్ అయ్యిపోయింది.ప్రస్తుతం ఈ కేసు ఇంకా కోర్టులోనే కొనసాగుతుంది. ఈ సమయంలో డింపుల్ మంత్రి కేటీఆర్ అండ్ హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేసింది. హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి వద్ద తాను ట్రాఫిక్ లో ఇరుక్కుపోయిన ఫోటోలను షేర్ చేస్తూ.. "నేను సీరియస్ గా అడుగుతున్నాను. ఇంటికి వెళ్ళాలి గంటకు పైగా పడుతుంది ఈ ట్రాఫిక్ వల్ల. ఒకవేళ మెడికల్ ఎమర్జెన్సీ ఉంటే ఏంటి పరిస్థితి? అసలు హైదరాబాద్ లో అడుగు అన్న బయట పెట్టగలమా? ఫ్యూయల్ ఏమి ఫ్రీగా రావడం లేదు డియర్ గవర్నమెంట్" అంటూ కేటీఆర్ ని ట్యాగ్ చేసింది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838